అభివృద్ధి వరాల వార్డులు



13వ వార్డులో కృష్ణవేణి కళాశాల వెనుక సిమెంట్ రోడ్డు



14వ వార్డులో డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్



14వ వార్డులో నిర్మించిన జెడ్పీ ఉన్నత పాఠశాల భవనం

- సుందరంగా సత్తెనపల్లి మున్సిపాలిటీ..
- 13, 14 వార్డుల్లో రూ. 5 కోట్లకుపైగా అభివృద్ధి పనులు
- రెండు వార్డుల్లోనూ సంక్షేమానికి రూ.18.33 కోట్లు ఖర్చు
- రోడ్లు, కాలువలు, అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం
- మౌలిక సదుపాయాల కల్పనపై స్థానికుల హర్షం



13వ వార్డులో నిర్మాణంలో సచివాలయంపై ఫ్లోర్

13వ సచివాలయం పరిధిలోని జనాభా, ఓటర్లు	
విస్తీర్ణం	: 71.2 ఎకరాలు
మొత్తం జనాభా	: 3,321
పురుషులు	: 1,589
మహిళలు	: 1,732
మొత్తం ఓటర్లు	: 2,646
పురుషులు	: 1,245
మహిళలు	: 1,400
మొత్తం కుటుంబాలు	: 1193.

అభివృద్ధి అంటే పెద్ద పెద్ద మేడలు కాదు. ప్రజలకు కావాల్సిన కనీస మౌలిక వసతులు కల్పించి, వారి అవసరాలు తీర్చడం. ముఖ్యంగా పట్టణాల్లో పారిశుద్ధ్యం, రోడ్లు, సైడ్ డ్రైయిన్లు, ఆహ్లాదానికి పార్కులు, చదువుకోవడానికి వసతులతో కూడిన పాఠశాల.. చాలా ముఖ్యం. ఇవన్నీ గత ఐదేళ్లలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కల్పించింది. ముఖ్యంగా పింఛను, రేషన్, పలు ధ్రువీకరణ పత్రాల మంజూరుకి గతంలో రోజుల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి. ఇప్పుడా పరిస్థితి ఉందా అని ప్రశ్నిస్తే.. లేదు, అనేది సత్తెనపల్లి నగర పౌరుల నుంచి వచ్చే సమాధానం. ఇందుకు కారణం వార్డు సచివాలయం. ఇప్పుడు మున్సిపాలిటీల్లోని వీధి మలుపుల్లో, సైడు కాలువల్లో చెత్త కుప్పలు కనిపించడం లేదు.. కారణం పక్కాగా పారిశుద్ధ్య అమలు చేయడం.



సత్తెనపల్లి: సత్తెనపల్లి మున్సిపాలిటీ 13వ సచివాలయ పరిధిలోని 13, 14 వార్డులు గత ఐదేళ్ల కాలంలో అభివృద్ధి, సంక్షేమంలో పరుగులు పెట్టాయి. ఇక్కడ కాలనీల్లో అంగుళం కూడా ఖాళీ లేకుండా సిమెంట్ రోడ్లు, సైడ్ డ్రైయిన్ల నిర్మాణం పూర్తి చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందాయి. జగనన్న లేఅవుట్లలో పేదలకు ఇంటి నివేశన స్థలాలు రిజిస్ట్రేషన్ చేసి, పట్టాలను అందజేశారు. ముఖ్యంగా స్థానిక ఎమ్మెల్యే, మంత్రి అంబటి రాంబాబు సంక్షేమం, అభివృద్ధి విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో అవన్నీ పారదర్శకంగా అమలు అయ్యాయి.

13వ వార్డులో అభివృద్ధి ఇలా

- రూ.76.92 లక్షలతో పైప్ లైన్ నిర్మాణం.
- రూ.7.99 లక్షలతో పొట్టి శ్రీరాములు పార్క్‌లో ఓపెన్ జిమ్ పరికరాలు ఫిట్టింగ్, కార్పెట్.
- రూ. 18 లక్షలతో పార్క్ సెంటరులో సచివాలయ మొదటి ఫ్లోరు నిర్మాణం.
- రూ. 10 లక్షలతో పార్కు ప్రహరీ, గేట్ నిర్మాణం
- రూ. 29.24 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణం.
- రూ. 12.05 లక్షలతో సీసీ డ్రైయిన్ల నిర్మాణం.
- రూ. 2.60 లక్షలతో కల్వర్టుల నిర్మాణం.

14వ వార్డులో అభివృద్ధి ఇలా

- రూ.95 లక్షలతో డాక్టర్ వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ భవన నిర్మాణం, ప్రహరీ, పెయింటిగ్.
- రూ.11.50 లక్షలతో ఎన్టీఆర్ కాంప్లెక్స్ మరమ్మతులు
- రూ. 2.20 లక్షలతో వావిలాల కాంప్లెక్స్ ఒకటి నుంచి తొమ్మిది గదుల పార్టీషన్.
- రూ. 4.90 లక్షలతో కాంప్లెక్స్ వద్ద ఫ్లోరింగ్, బైక్ పార్కింగ్, పెయింటింగ్.
- రూ.23 లక్షలతో కాంప్లెక్స్ ఎదుట రెండు వాణిజ్య గదుల నిర్మాణం.
- రూ. 30 లక్షల తో ఏబీఎం చర్చి వద్ద 8 గదుల కాంప్లెక్స్ నిర్మాణం.
- రూ. 54.33 లక్షలతో సీసీ రోడ్లు, డ్రైయిన్ల ఏర్పాటు.
- రూ. 6.73 లక్షలతో కల్వర్టుల నిర్మాణం.
- రూ. 1.22 కోట్లతో నాడు-నేడు ద్వారా జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల గదుల నిర్మాణం.



13వ వార్డులోని పొట్టి శ్రీరాములు పార్క్‌లో ఓపెన్ జిమ్

13వ సచివాలయం పరిధిలో డీబీటీ, నాన్‌డీబీటీ లబ్ధి ఇలా		
పథకం పేరు	లబ్ధిదారుల సంఖ్య	నగదు (రూ.కోట్లలో)
అమ్మ ఒడి	343	1,41,69,000
జగనన్న విద్యా దీవెన	291	1,11,89,800
జగనన్న వసతి దీవెన	212	39,64,203
రైతుభరోసా	283	1,30,85,250
క్రాప్ ఇన్సూరెన్స్	25	1,26,193
సున్నా వడ్డీ పంట రుణాలు	43	1,42,490
ఇన్‌పుట్ సబ్సిడీ	08	1,05,988
వైఎస్సార్ పెన్షన్ కానుక	427	4,05,06,000
వైఎస్సార్ చేయూత	178	79,68,750
ఆసరా	361	86,37,666
సున్నావడ్డీ	497	15,52,037
కాపు నేస్తం	38	15,75,000
ఈబీసీ నేస్తం	43	10,65,000
కల్యాణమస్తు	01	50,000
వైఎస్సార్ ఆరోగ్యశ్రీ	96	40,15,573
వైఎస్సార్ ఆరోగ్య ఆసరా	61	3,99,325
హౌసింగ్	115	1,23,71,487
వైఎస్సార్ బీమా	11	15,60,000
వాహన మిత్ర	12	2,50,000
నేతన్న నేస్తం	01	72,000
చేదోడు	24	5,10,000
కోవిడ్ అసిస్ట్	746	7,46,000
జగనన్నతోడు(వడ్డీ)	37	16,573
మొత్తం	3,853	12,40,78,335
ఇళ్ళస్థలాలు	132	3,24,72,000
విద్యాకానుక	108	7,67,016
ట్యాబ్‌లు	19	2,51,218
జగనన్న తోడు(లోన్స్)	107	19,92,233
జగనన్న గోరుముద్ద	110	10,89,770
వైఎస్సార్ సంపూర్ణపోషణ్	229	42,89,170
బియ్యం కార్డులు	841	1,83,70,804
మొత్తం	1,546	5,92,32,211
డీబీటీ+నాన్‌డీబీటీ మొత్తం	5,399	18,33,10,546

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం



పట్టణంలోని 13వ వార్డులో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చాం. మంత్రి అంబటి రాంబాబు ప్రోత్సాహంతో సిమెంట్ రోడ్లు, డ్రైయిన్ల పనులను పూర్తి చేశాం. ప్రభుత్వం నుంచి సకాలంలో నిధులను మంజూరు చేయించడం వల్ల వార్డులో అభివృద్ధి పనులను చేపట్టగలిగాం.

– బండి రాజ్యలక్ష్మి, కౌన్సిలర్, 13వ వార్డు.

వార్డులో అభివృద్ధికి పెద్దపీట



పట్టణంలోని 14వ వార్డులో అభివృద్ధికి పెద్దపీట వేశాం. వైద్యశాల నిర్మాణం, నాడు-నేడుతో పాఠశాల నిర్మాణం, రెండు కాంప్లెక్స్‌ల నిర్మాణం జరిగింది. మంత్రి అంబటి రాంబాబు నిధుల మంజూరులో చొరవ చూపడంతో.. అభివృద్ధి పనులు చేయడం సాధ్యమైంది.

– గద్దం శ్రీలత, కౌన్సిలర్, 14 వ వార్డు

క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల పర్యటన

బెల్లంకొండ: మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు, వైఎస్సార్ సీపీ ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ పర్యటించనున్నట్లు ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కందిపాడు, వన్నాయపాలెం, చంద్రాజుపాలెం గ్రామాల్లో పర్యటించి, పార్టీ నాయకులతో మాట్లాడతారని తెలిపారు. అనంతరం చంద్రాజుపాలెంలోని కల్యాణ మండపంలో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో సమావేశంలో పాల్గొంటారని పేర్కొన్నారు.

శిశుమందిర్‌కు కంప్యూటర్ల వితరణ



సత్తెనపల్లి: పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలకు రూ. 55 వేల విలువైన కంప్యూటర్లను స్థానిక వస్త్ర వ్యాపారి అన్నం వెంకటరమణ, రాజేశ్వరి దంపతుల రెండవ కుమార్తె కుమారి లక్ష్మి గాయత్రి మంగళవారం బహూకరించారు. కంప్యూటర్లను అన్నం దంపతులు ప్రారంభించారు. వారిని పాఠశాల కార్యదర్శి చలువాది చిన్న సత్యనారాయణ సత్కరించారు. పాఠశాల ప్రధాన మాతాజీ మన్నవ ధనలక్ష్మి, విద్యాభారతి ప్రాంత కార్యదర్శి జేపీఎస్ శాస్త్రి, పాఠశాల సమితి సభ్యులు దేవరశెట్టి రవికుమార్ పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

సత్తెనపల్లి: పట్టణంలోని సంఘం బజారులో ఆంజనేయ స్వామి ఆలయ 17వ వార్షికోత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి 108 సార్లు హనుమాన్ చాలీసా పారాయణం పఠించారు. 108 కదళీ ఫలములతో అర్చన చేశారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులయ్యారు.

ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలి

బెల్లంకొండ: సార్వత్రిక ఎన్నికలు అన్నీ గ్రామాల్లో ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని క్రోసూరు సీఐ జి.మంగారావు కోరారు. మంగళవారం మండలానికి వచ్చిన కేంద్ర బలగాలతో పలు గ్రామాల్లో కవాతు నిర్వహించారు. పాపాయపాలెం, బెల్లంకొండ, నాగిరెడ్డిపాలెం గ్రామాల్లో కవాతు కొనసాగింది. ముందుగా స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ప్రధాన సెంటరు వరకు ర్యాలీగా నిర్వహించారు. ఎస్ఐ రాజేష్, స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు కవాతు

క్రోసూరు: సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు క్రోసూరు ఎస్ఐ ఎం.షఫీ, సీఆర్పీ జవాన్‌లు కలిసి క్రోసూరు లో మంగళవారం కవాతు నిర్వహించారు. ఎస్ఐతోపాటు 250 మంది జవాన్లు పాల్గొన్నారు.

విజయమే లక్ష్యంగా పనిచేయాలి

చాగంటివారిపాలెం(ముప్పాళ్ళ): రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేసి మరలా ముఖ్యమంత్రి గా వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డిని చేసుకుందామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలో వైఎస్సార్ సీపీ ముఖ్య నేతలతో మంగళవారం ఆయన సమావేశమయ్యారు. ముందుగా సత్తెనపల్లి నుంచి బుల్లెట్‌పై వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి గ్రామానికి ర్యాలీగా తరలివచ్చారు. పార్టీకి కీలకమైన చాగంటివారిపాలెంలో ఐదేళ్లలో అభివృద్ధి, సంక్షేమ పథకాల ద్వారా రూ.25కోట్ల మేర నిధులు సమకూరాయన్నారు. వైఎస్సార్ సీపీ శ్రేణులందరూ సమష్టిగా పనిచేయాలని సూచించారు. పల్నాడు జిల్లా వైద్య విభాగం కన్వీనర్ డా.గజ్జల నాగభూషణ్‌రెడ్డి, సత్తెనపల్లి మార్కెట్‌యార్డు చైర్మన్ పెండెం బాబురావు, వైస్ చైర్మన్ కళ్లం శివరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు చిట్టా విజయభాస్కరరెడ్డి, పక్కాల సూరిబాబు, ఎంజేఎం రామలింగారెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నక్కా శ్రీనివాసరావు, మండల సచివాలయ జేసీఎస్ కన్వీనర్ రెండెద్దుల వెంకటేశ్వరరెడ్డి, మధిర వెంకటేశ్వరరెడ్డి, అన్నపురెడ్డి సాయిరెడ్డి, బ్రహ్మారెడ్డి, చక్కెర లక్ష్మీరెడ్డి, లక్ష్మయ్య, మాదల ఎంపీటీసీ గోగుల అంజిబాబు, మండల బీసీ సెల్ కన్వీనర్ గంజి శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ చావారమేష్ పాల్గొన్నారు.

మంత్రి అంబటి నివాళి

సత్తెనపల్లి: ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడు మద్ది వెంకటేశ్వర్లు తండ్రి కోటేశ్వరరావు అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం అందుకున్న రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు మంగళవారం మద్ది కోటేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే 26వ వార్డుకు చెందిన తోట సత్యనారాయణ మృతి చెందడంతో.. మృతదేహానికి నివాళులర్పించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చల్లంచర్ల సాంబశివరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెండెం బాబురావు, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, వల్లెం నరసింహారావు, కాటుమాల డేవిడ్ పాల్గొన్నారు.

నేడు వీరాంజనేయస్వామి వార్షిక తిరునాళ్ల

నకరికల్లు: రూపెనగుంట్ల గ్రామంలోని వీరాంజనేయస్వామి ఆలయ 52వ వార్షిక మహోత్సవాలు మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయాన్ని విద్యుద్దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. బుధవారం తిరునాళ్ల మహోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఉదయం స్వామివారి నామస్మరణతో ఏకాహం ప్రారంభించారు. అర్చకులు నారాయణం వెంకట కృష్ణమాచార్యులు, రాధాకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు. స్వామివారికి అభిషేకాలు చేశారు. ప్రత్యేకంగా అలంకరించారు. భజనా బృందం ఆధ్వర్యంలో జరిగిన ఏకాహంలో మహిళలు విశేషంగా పాల్గొన్నారు. పొంగలి పాత్రలు తలపై పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఆలయంలో స్వామివారి పాదాల వద్ద 16వ శతాబ్దం నాటి శిలాశాసనాన్ని గుర్తించారు. తిరునాళ్లకు వారంరోజుల ముందుగా ఈ నెల 13న ఆలయ వివరాలతో కూడిన శాసనం లభ్యం కావడంతో ప్రాధాన్యం సంతరించుకుంది. శాలివాహన శకం 1512వ సంవత్సరం వికృతి నామ సంవత్సర బహుళ ఏకాదశి నాడు భరద్వాజ గోత్రానికి చెందిన కొత్తపల్లి రాఘవయ్య కుమారుడు తిమ్మాజీ హనుమంతుడిని ప్రతిష్ఠించినట్లు.. శాసనంలో ఉన్నట్లు పురావస్తు శాఖ అధికారులు గుర్తించారు. ప్రస్తుత క్యాలెండర్ ప్రకారం క్రీస్తు శకం 1590వ సంవత్సరం ఏప్రిల్ 20వ తేదీగా గుర్తించినట్లు తెలిపారు. ఆలయానికి సంబంధించిన చరిత్ర వెలుగులోకి రావడంతో భక్తుల్లో ఆసక్తి నెలకొంది.



వీరాంజనేయస్వామికి పూజలు

ఖాళీ అవుతున్న టీడీపీ..



అచ్చంపేటలో టీడీపీ బీసీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నంబూరు



బెల్లంకొండ: పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే నంబూరు

- చేరికలతో వైఎస్సార్ సీపీలో ఫుల్ జోష్..
- గ్రామ గ్రామాన ఎమ్మెల్యే నంబూరుకు బ్రహ్మరథం
- టీడీపీకి ఏజంట్లు కూడా దొరకని పరిస్థితులు

అచ్చంపేట: ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైఎస్సార్ సీపీకీ ఊహించని ప్రజాదరణ లభిస్తోంది. ఏ గ్రామం వెళ్లినా.. మీ వెంటే నడుస్తామంటూ కరుడుకట్టిన టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు సైతం ఎమ్మెల్యే నంబూరుశంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. మండలంలోని మాదిపాడులో టీడీపీకి చెందిన ముస్లిం మైనార్టీ కుటుంబాలు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో సోమవారం రాత్రి వైఎస్సార్ సీపీలో చేరారు. వారందరికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సాదరంగా ఆహ్వానం పలికారు. షేక్ ఆదాం, మొగల్ సైదా, షేక్ సలీం, షేక్ జాన్ సైదా, షేక్ అబ్దుల్ సత్తార్, షేక్ నయా బ్రసూల్, షేక్ గౌసియాలతో పాటు టీడీపీ కాపు నాయకుడు కంబాల సత్యనారాయణ పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.

తాడువాయిలో..

తాడువాయి గ్రామానికి చెందిన ఎక్కిరాల చెన్నయ్య, డేవిడ్‌రాజు, భూక్యా సరోజినిభాయ్ తదితరులు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. వీరంతా కరుడుగట్టిన టీడీపీ వాదులుగా పేరొందారు.

అచ్చంపేటలో..

మండల కేంద్రమైన అచ్చంపేటలో టీడీపీకి చెందిన 10 బీసీ కుటుంబాల వారు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీ చేరారు. పార్టీలో చేరిన వారిలో తమ్మిశెట్టి కొండ, బత్తుల కోటేశ్వరరావు, బత్తుల అంకు, బత్తుల దుర్గాప్రసాద్, బత్తుల హనుమంతరావు, అచ్చి పుట్టారావు, బత్తుల నరసింహారావు, చల్లా లింగయ్య, బత్తుల నారాయణ తదితరులు ఉన్నారు.

టీడీపీ నుంచి 15 కుటుంబాలు..

బెల్లంకొండ: మండల కేంద్రంలోని యాదవ, మైనార్టీ వర్గాలకు చెందిన 15 కుటుంబాల టీడీపీ కార్యకర్తలు మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. క్రోసూరులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో తెల్లమేకల గురవయ్య, దర్శి శ్రీను, నరసింహారావు, కందుల పున్నారావు, ముసుగు చిన్న వెంకయ్య, తెల్లమేకల కోటేశ్వరరావు, శ్రీనివాసరావు, మర్రి సాంబయ్య, సాతులూరి అబ్దుల్ రహీం, జుల్ ఫకీర్, కంభం షేక్ మస్తాన్, ముప్పాళ్ల రహీం తదితరులున్నారు. ఎంపీపీ చెన్నపరెడ్డి పద్మా వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ అహ్మద్ పాషా, గ్రామ పార్టీ అధ్యక్షుడు మహ్మద్ షరీఫ్, సిరిపురం మేస్త్రీ, బడాబచ్చా, దరియా, మౌలాలి పాల్గొన్నారు.

సొంతగూటికి మాజీ సర్పంచ్

- 24గంటల్లో తిరిగి వైఎస్సార్ సీపీలో చేరిన ఒబ్బాని కుమారి
- ఆహ్వానించిన మంత్రి అంబటి రాంబాబు

సత్తెనపల్లి: ముప్పాళ్ళ మండలం గోళ్ళపాడు మాజీ సర్పంచ్ ఒబ్బాని కుమారి స్థానిక కారణాలతో టీడీపీలో చేరిన 24 గంటలు గడవకముందే మంగళవారం సొంత గూటికి చేరారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు ఆమెకు స్వయంగా పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్నది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమేనని, జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఒబ్బాని కుమారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు డాక్టర్ గీతా హసంతి, ముప్పాళ్ళ మండల పార్టీ అధ్యక్షుడు నక్కా శ్రీనివాసరావు, వాణిజ్య విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షుడు అచ్యుత శివప్రసాద్, సంకుల తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.



ఒబ్బాని కుమారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి అంబటి రాంబాబు, నాయకులు

భక్తిశ్రద్ధలతో పునీత జోజిప్ప మహోత్సవం

పెదకూరపాడు: జలాల్‌పురం గ్రామంలో మంగళవారం పునీత జోజిప్ప దేవాలయ పండగ మహోత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పాటిబండ్ల విచారణ గురువులు రెవరెండ్ హృదయకుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక దివ్య పూజ బలిని నిర్వహించారు. హృదయకుమార్ ఆధ్యాత్మిక చింతనలో ప్రతి ఒక్కరూ నడవాలని కోరారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు తనయుడు కల్యాణ చక్రవర్తి మహోత్సవంలో పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



బొల్లవరం(ముప్పాళ్ళ): సత్తెనపల్లి రూరల్ సీఐ రాంబాబు బొల్లవరం అడ్డరోడ్డు వద్ద హోంగార్డు సుభాని ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ సుభాని సేవలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సుభానిని అభినందించారు. ముప్పాళ్ళ ఎస్సై హజరతయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్స్‌లో ఉచిత ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నకరికల్లు: ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖాధికారులు వి.ఏ సుబాబు, ఎస్.ప్రసాద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాహక్కు చట్ట ప్రకారం 25 శాతం సీట్లు ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఉచితంగా కేటాయించాల్సి ఉందన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, అనాథలు, విభిన్న ప్రతిభావంతులు, హెచ్ఐవీ బాధిత పిల్లలు ఉచిత సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈనెల 25వతేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

వైఎస్సార్ సీపీలో జనసేన కార్యకర్తల చేరిక

పెదకూరపాడు: కాశిపాడు గ్రామానికి చెందిన జనసేన కార్యకర్తలు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి పెదకూరపాడు నియోజకవర్గంలో అనేక మంది పార్టీలో చేరుతున్నారన్నారు. క్రోసూరు మార్కెట్ యార్డు చైర్మన్ ఈదా సాంబిరెడ్డి, పార్టీ నేతలు పాల్గొన్నారు.

దైవభక్తి ఉన్నచోట కుటుంబాల వృద్ధి

గుంటూరు పీఠాధిపతి చిన్నాబత్తిన భాగ్యయ్య



అచ్చంపేట: దైవభక్తి, దేవునియందు విశ్వాసం, దేవునియందు నమ్మకం ఉన్న కుటుంబాలు దినదినాభివృద్ధి చెందుతాయని డైసెస్ ఆఫ్ గుంటూరు సొసైటీ పీఠాధిపతులు చిన్నాబత్తిన భాగ్యయ్య అన్నారు. మండలంలోని కోగంటివారిపాలెంలో జన్మించి, జర్మనీకి వలస వెళ్లిన అంచూరి అంతోనిరెడ్డి రూ.2 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన చర్చిని మంగళవారం బిషప్ భాగ్యయ్య ప్రారంభించారు. బిషప్ మాట్లాడుతూ కుటుంబం గొప్పతనాన్ని వివరించారు. ప్రతి ఒక్కరు దేవునియందు విశ్వాసం ఉంచి పనిచేస్తే సఫలీకృతమవుతుందని చెప్పారు. జర్మనీ నుంచి వచ్చిన భక్తులతోపాటు 25మంది గురువులు, కన్యలు ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఫాదర్ పుట్టి అంతోనిరాజు, ఫాదర్ కిరణ్, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే నంబూరు పర్యటన

క్రోసూరు: అనంతవరం గ్రామం, 88 త్యాళ్లూరు గ్రామాల్లో బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వెలది అప్పారావు మంగళవారం తెలిపారు. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పక పాల్గొనాలని ఆయన కోరారు.

269 మందికి వైద్య పరీక్షలు

రాజుపాలెం: మండలంలోని బలిజేపల్లిలో ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం మంగళవారం నిర్వహించారు. డాక్టర్ రవితేజనాయక్ మాట్లాడుతూ.. శిబిరంలో డాక్టర్ ప్రేమ్‌కుమిర్(ఆర్థో), డాక్టర్ విద్య(జనరల్ మెడిసిన్), డాక్టర్ రవితేజనాయక్(జనరల్)లు 269 మందికి వైద్య పరీక్షలు అందించి, మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కంటి వైద్యులు మునీర్ 58 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, కళ్లజోళ్లు అందజేశారు. డాక్టర్ రవితేజ నాయక్ దీర్ఘకాలిక వ్యాధుగ్రస్తుల ఇళ్లకు వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఏఎన్ఎంలు శ్రీకళ, కమల పాల్గొన్నారు.